# తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము

Telugu Literary And Cultural Association


## నా చేతలన్ని చూసి


*మోహన్ వల్లభజోశ్యుల*



This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here


యేమని యందును, యెలా చెప్పనగును
నా మనసులోని మాట తెలియదు నీ కనతగునా?

యీ నాచేతలన్ని చూసి, మరీ కోపగించుకోకు
జీవనాధారమూ నీవే, జీవితము నడిపించు నదియు నీవే ...నా చేతలన్ని...

బుద్ధిగా యుందాము యనుకుంటె, మనశుద్ధి చాల కుండె

శ్రద్ధగా కొలువనెంచుకుంటె, బద్ధకమ్మె నడ్డువచ్చె

యెన్నో తెలుసు ననుకొంటు, నేను అహమె పెంచుకొంటి,

వినయమ్మె మరచి యుంటి ...నా చేతలన్ని...

నీవె నా యుత్తేజమనుకొంటి, నా చిత్తాధిపతివని యుంటి

నీ దోవ నడఁవ నెంచి, యిక యేదారి పెదఁగకుంటి
యిలాగె యనుకుంటూ, బతుఁకె చిత్రంగ గడిపినాను,
నియమమ్మె మానినాను, ...నా చేతలన్ని...

నిన్నె నా యూహ యనుకోనా, నేనె నీ లీఁల రూఁప మనుకోనా

యేజీఁతి జూచినను, మన మిద్దర మొకటేనా
యెన్ని జన్మలయినాయో, నాకు నిజము తెలుప లేదు
నీ అసలు రూపు చూపలేదు ...నా చేతలన్ని...

గమనిక: వరస అనుకరణ-..రాజ్ కపూర్స్ "సంగం" లో "మేరా ప్రేమ్ పత్ర్ ఫడ్ కర్"

---


Post your comments on this article